విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ భారీ ర్యాలీ, ధర్నా

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విద్యుత్ చార్జీల పెంపును, రైతుల విద్యుత్ కనెక్షనుకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ అఖిలపక్ష పార్టీలైన సీపీఐ, తెలుగుదేశం, కాంగ్రెస్, జనసేన, లోక్సత్తా శుక్రవారం ఎస్ కోట దేవి కూడలి నుంచి కరెంటు ఆఫీసు వరకు భారీ ర్యాలీగా వెళ్లి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను గుప్పిట్లో పెట్టుకుని విద్యుత్ రెగ్యులేటరీ విధానాన్ని రూపొందించి దానికి కట్టుబడి ఉన్న రాష్ట్రాలకే సాయం చేస్తాం, అప్పులు ఇస్తాం అనే ఆశ చూపి రోజు రోజుకు ప్రజలు, రైతులపై అధిక చార్జీల భారాలు మోపుతోందని దుయ్యబట్టారు. ఉచిత విద్యుత్తు ఇచ్చే పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలని షరతులు విధించిందన్నారు. మన రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాగా తుకుళం స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేపట్టారని స్పష్టం చేశారు. ఇక ఎప్పుడో వాడిన కరెంటుకు ట్రూ అప్ చార్జీల పేరుతో ఇప్పుడు విద్యుత్ వాడకపోయినా అధిక బిల్లులను ప్రభుత్వం వసూలు చేస్తూ ప్రజల నడ్డి విరుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే గతంలో రెండు నెలలకొకసారి రీడింగ్ తీసే విధానాన్ని నెల రోజులకు కుదించడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈత కాయ ఇచ్చి తాటికాయ తీసుకున్న చందంగా ఈ నాలుగేళ్లలో ప్రజలపై రూ.50 వేల కోట్ల విద్యుత్ చార్జీల అధికభారం మోపిందని ఆరోపించారు. అలాగే ప్రభుత్వం చెబుతున్న లెక్కల ప్రకారం అమ్మఒడి తదితర పథకాలను డీబీటీ ద్వారా ప్రభుత్వం సంవత్సరానికి రూ.లక్ష 50 వేల కోట్లు ప్రజల ఖాతాల్లో వేస్తే ప్రజలపై మోపిన అధిక ధరలు, పన్నుల ద్వారా రూ.3లక్షల కోట్లు భారం ఈ.ప్రభుత్వం వేసిందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లను విరమించుకోవాలని, లేని పక్షంలో అఖిలపక్ష పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. శృంగవరపుకోట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వ నాలుగేళ్ళ పాలనలో ఏనిమిది సార్లు విద్యుత్ చార్జీలను, అలాగే ట్రూ అప్ చార్జీల పేరుతో యూనిట్ కి 40పైసలు చొప్పున అదనంగా వసూళ్లు చేస్తూ పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం వేశారని, అలాగే రైతుల మెడలో ఉరితాళ్ళుగా స్మార్ట్ మీటర్లను శ్రీకాకుళం జిల్లాలో ఒక మోడల్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ప్రభుత్వం నిర్ణయం చేసిందని స్పష్టం చేశారు. ఈ భారీ ర్యాలీ, ధర్నాలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది కృష్ణ, నియోజకవర్గ కార్యదర్శి దేగల అప్పలరాజు, మండల కార్యదర్శి మోపాడ మధు, సహాయ కార్యదర్శి షేక్ సామి, కళాసీ యూనియన్ నాయకులు సత్తిబాబు, రామకృష్ణ, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమానాజీ, రాష్ట్ర బిటీడీపీ సెక్రటరీ చెక్కా కిరణ్ కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, నియోజకవర్గం ఐటీడీపీ ఇంచార్జి అనకాపల్లి వెల్లయ్య, జనసేన నియోజకవర్గ అధ్యక్షుడు వబ్బిన సన్యాసినాయుడు, మండల అధ్యక్షుడు కొట్యాడ రామకోటి, లోక్ సత్తా నియోజకవర్గ అధ్యక్షుడు కాండ్రేగుల ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పదాల మణిబాబు, హెచ్.నానాజీ, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ, కొత్తవలస మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, విశాఖపట్నం పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్య క్షులు బొబ్బిలి అప్పారావు మాస్టారు, విశాఖపట్నం పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొరుపోలు అప్పారావు, కొత్తవలస మండలం మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు, వీరభద్రపురం మాజీ సర్పంచ్ పొట్నూరు వెంకట రత్నాజీ, కొత్తవలస మండలం తెలుగు యువత అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్, నియోజ కవర్గ వాణిజ్య విభాగం సభ్యులు ఇమంది దేముడు బాబు, అమరపల్లి శ్రీను, టీడీపీ సీనియర్ నాయకులు గొంప దుర్గా ఉమేష్, గొంప పోతు నాయుడు, మాజీ ఉపసర్పంచ్ మల్లువలస అప్పారావు, మహదాను వెంకట్, బ్రహ్మాజీ, సాయిరాం, కన్నబాబు, సురేశ్, చిన్నికృష్ణ తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు వాకాడ భరత్, వాకాడ మురళి, కొరువాడ రమేష్, అనిల్, డి.జగ్గారావు, అప్పారావు, రొంగలి రమణ, గనివాడ పైడి రాజు, విశ్వ ప్రసాద్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామభద్రపురం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలు జేబులు కొల్లగొడుతున్నాయని జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి ఆలమండ ఆనందరావు ఆరోపించారు. పెంచిన విద్యుత్ చార్జీలను నిరసనగా రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడారు. రైతులకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఇప్పుడు స్మార్ట్ మీటర్ల పేరుతో రైతులు కు విద్యుత్ మీటర్లు బిగించి వారి వద్ద నుంచి భారీగా బిల్లులు వసూలు చేయడానికి పన్నాగం పన్నుతుందని అన్నారు. ఈ విధానాన్ని ప్రతి ఒక్క రైతు వ్యతిరేకించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బలస శ్రీను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా అవలంబించడం దారుణమని అన్నారు. కార్యక్రమంలో సామిరెడ్డి అప్పలనాయుడు. భవాని. గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం: రాష్ట్ర ప్రభుత్వం వివిధ రూపాల్లో పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ వామపక్షాలు శుక్రవారం గజపతినగరం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు మాట్లాడుతూ గత ఏడాది విద్యుత్ ఛార్జీలు 1400 కోట్లు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మోపిందని అన్నారు తక్షణమే విద్యుత్ సంస్కరణలు వెనక్కి తీసుకొని ప్రభుత్వమే విద్యుత్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏఈ కృష్ణమూర్తికి అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి లక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాస్ మెంటాడ మండల నాయకులు నాయకులు ఎం శ్రీనివాసరావు కృష్ణ సూరరాజు గౌరీ రాము తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పర్యావరణ ప్రణాళికను శనివారం లోగా పంపాలి

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాకు చెందిన రివైజ్డ్ పర్యావరణ ప్రణాళికను అన్ని శాఖల వారు శనివారం సాయంత్రం లోగా జిల్లా కాలుష్య నియంత్రణ అధికారికి పంపించాలని కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. పాత జిల్లా ప్రణాళికను గతంలో సమర్పించడం జరిగిందని అయితే జిల్లాల పునర్విభజన అనంతరం కొత్త ప్రాంతాలు చేరడం, పాతవి మారడం జరిగినందున తాజాగా తయారు చేసి మార్పులు ఉంటే చేర్చి, లేని యెడల యథాతథంగా అదే ప్రణాళికను పంపాలని ఆదేశించారు. జిల్లా స్థాయి ప్రణాళికలతో రాష్ట్ర స్థాయి ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం తన ఛాంబర్ లో జిల్లా పర్యావరణ ప్రణాళిక పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు గతంలో తయారు చేసిన ప్రణాళికలకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రణాళిక అమలులో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సీరియస్ గా ఉంటుందని, లోపాలుంటే టేబ్యూల్ తర్వాత కూడా నోటీసు లను జారీ చేస్తుందని తెలిపారు. ఈ ట్రిబ్యునల్ కు కోర్ట్ కు ఉండే అధికారాలు ఉంటాయని, కావున తప్పనిసరిగా ప్రణాళిక లో పేర్కొన్న అంశాలను అమలుచేసే తీరాలని స్పష్టంచేశారు.మున్సిపాలిటీలలో, పంచాయితీ లలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా జరుగుతున్న కార్యక్రమాల పై ఆరా తీశారు. ఈ సమావేశం లో పిసిబి ఈ ఈ బి.సరిత, ఏ.ఈ బీనా బహరి, జిల్లా వైద్య ఆరోగ్య సఖధికారి డా. భాస్కర రావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.పద్మ లీల, డిసిహెచ్ ఎస్డా.నాగభూషణ రావు, జిల్లా అటవీ శాఖాధికారి వెంకటేశ్వరరావు, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ ఉమా శంకర్, మున్సిపల్ కమీషనర్లు, డివిజనల్ పంచాయతీ అధికారి మోహన్ రావు, పరిశ్రమల శాఖ, భూగర్భ జల శాఖ, పోలీస్, ట్రాన్స్పోర్ట్, మైనింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాయితీపై వరి విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-గుర్ల : రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై రైతులకు అందిస్తున్న వరి విత్తనాలను సద్వినియోగపరచుకోవాలని ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు అన్నారు. శుక్రవారం పాలవలస రైతు భరోసా కేంద్రం వద్ద రైతులకు రాయితీపై వరి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించి నిరంతరం రైతు శ్రేయస్సు కొరకు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ బి. శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ వల్లూరు రాము, అగ్రికల్చర్ అసిస్టెంట్ సంగమేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుఖాణాల తనిఖీలు

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామిలోని పలు పురుగుల మందుల, ఎరువుల దుఖాణాలను వ్యవసాయ అధికారులు, పోలీసులు కలిసి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు నాగభూషణం, మండల వ్యవసాయాధికారి పి.కిరణ్‌కుమార్, ఎస్ఐ వీరబాబు, హెచ్‌సి మహేష్‌లు జామిలోని మరిడిమాంబ ట్రేడర్స్, బాలాజీస్టోర్, శ్రీలక్ష్మి వెంకట ఏజెన్సీ దుఖాణాలను పరిశీలించారు. ముఖ్యంగా కల్తీ విత్తనాలు, ప్రభుత్వ ఆమోదం పొందిన విత్తనాలు, లైసెన్స్ పరిమితి, విత్తనాల అమ్మకాలకు కంపెనీ ఇచ్చే అనుమతులు, డెలివరీ చలానా అంశాలను పరిశీలించారు. అన్ని దుఖాణాలు నిర్వహణ బాగా చేస్తున్నాయని వ్యవసాయ యాధికారి తెలిపారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి
వామపక్షాల డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో దాసన్నపేట విద్యుత్ భవనం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి. సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ, సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ నాయకులు బెహరా శంకరరావు లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో విద్యుత్ భారాలను వేయడం అన్యాయమన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమని, పేదలు దళితులకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి నేడు భారాలు వేయడం అన్యాయమన్నారు. కేవలం ఆదాని వంటి కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చే విధంగా నిర్ణయాలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.రైతులకు ఉచిత కరెంట్ ఇస్తామని, విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి నేడు భారాలు వేయడం స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజలు సొమ్మును లూటీ చేయాలని చూడటం అన్యాయమన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టడమంటే పెట్రోల్ ధరలు పెరిగినట్లు ఇష్టారాజ్యంగా పెంచుకునే అవకాశం ఉందని అన్నారు. తక్షణమే వేసిన 25వేల కోట్ల విద్యుత్ భారాలను వెనక్కి తీసుకోవాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, రైతులకు, ఎస్సీ,ఎస్టీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, ఎస్ రంగరాజు, బాయి రమణమ్మ, బుగత పావని సిపిఎం నాయకులు పి.రమణమ్మ, ఏ.జగన్మోహన్, బి.రమేష్, కింతాడ ఆశోక్, ఆఫ్రికా, సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ నాయకులు రెడ్డి నారాయణ రావు, అప్పలరాజు వామపక్షాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బొబ్బిలి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్, సిపిఎం నాయకులు పి.శంకర్రావు రైతు కూలీ సంఘం నాయకులు వెలగాడ కృష్ణ, ఐఎఫ్టియు నాయకులు మెరిగాని గోపాలం, తదితర సంఘాల నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై ప్రజలు ప్రజా సంఘాలు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగంలో ప్రవేశపెట్టిన స్మార్ట్ మీటర్లు విధానం రద్దు చేయాలని, పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల అధిక ధరలతో సామాన్య మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతుంటే విద్యుత్ రంగంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి రెండింతల విద్యుత్ ఛార్జీలు వసూలు చేస్తున్నారాని దీనితో సామాన్య మధ్యతరగతి ప్రజలు విద్యుత్ ఛార్జీలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని స్మార్ట్‌మీటర్ల విధానం విరమించుకోవాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొలుసు సత్యనారాయణ, వెంపలి బాబ్జి, పాలూరి కృష్ణ పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యుల ఆమోదం

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో పలు వార్డుల్లో పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సమావేశంలో ఆమోదం తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సభ్యులు హాల్లో మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు తెంటు పార్వతి, పాలవలస ఉమామహేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ పట్టణ పరిధిలో పలువార్డుల్లో కుక్కలు ప్రజలు పై విచ్చలవిడిగా దాడులకు పాల్పడుతున్నాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని మున్సిపల్ చైర్మన్ వెంకట మురళీకృష్ణ రావు దృష్టికి తీసుకువచ్చారు. కుక్కల బెడద పై చర్యలు చేపట్టాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ పట్టణ పరిధిలో వీధి కుక్కలు సుమారు 450 వరకు ఉన్నాయని రామన్న దొరవలస వద్ద ఉన్న కుక్కల చికిత్స కేంద్రానికి తరలించి పశుసంవర్ధక శాఖ వైద్యులు ఆధ్వర్యంలో కుటుంబం నియంత్రణ చికిత్సలు చేసి వాటికి మంచి ఆహారము ఇచ్చి మూడు రోజులు అనంతరం ఏ ప్రదేశం నుండి తీసుకువెళ్లారో అదే ప్రదేశంలో మరల ఆ కుక్కలను విడిచిపెడతామని తెలిపారు. ఒక్కొక్క వీధి కుక్కకు కుటుంబ నియంత్రణ కోసం 300 రూపాయలు వరకు ఖర్చు అవుతుందని కౌన్సిల్ సభ్యులకు తెలిపారు. పట్టణ పరిధిలో బైటిప కాలనీ మల్లంపేట సర్వే నెంబర్ 218లో రెండు సర్వే నంబర్లు సుమారు 50 సెంట్లు విస్తీర్ణం గల భూమిని బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ వారు ఆదేశాల మేరకు భూమిని కేటాయించినట్లు పెట్రోల్ బంకు నిర్మాణానికి కౌన్సిల్ సభ్యులు ఆమోదం కావాలని తాసిల్దార్ డోల రాజేశ్వరరావు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ఆమోదం కోరగా కౌన్సిల్ సభ్యులు తెంటు పార్వతి, పాలవలస ఉమామహేశ్వరరావు, వోడిగండి రమేష్ నాయుడు లు మాట్లాడుతూ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే ప్రదేశంలో గల ప్రజలతో ప్రజా అభిప్రాయ సేకరణ సభ నిర్వహించాలని అంతవరకు వాయిదా వేయాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు గొలగాని రమాదేవి, పట్టణ టౌన్ ప్లానింగ్ అధికారి వర ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా గొంపకృష్ణ నియామకం

నియామకపు జాబితాను విడుదల చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంనాయుడు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీ నియామకాలను చేపట్టి, గురువారం రాత్రి నియామకాల జాబితాను విడుదల చేశారు. ఈ జాబితా లో తెలుగుదేశం పార్టీ శృంగవరపుకోట నియోజకవర్గం యువనేత, ఎన్నారై గొంప క్రిష్ణను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పదవిలో నియమించారు. గొంప క్రిష్ణ పార్టీ వరంగా నియోజకవర్గ పరిధిలో రైతులు, ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు, విస్తృతంగా నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలను పార్టీ అధిష్టానం గుర్తించి రాష్ట్రస్థాయి కార్యదర్శి పదవిలో గొంప క్రిష్ణను నియమించిందని నియోజకవర్గ పరిధిలోని సీనియర్ నాయకులు రాయవరపు చంద్రశేఖర్, లగుడు రవికుమార్, బందారు పెదబాబు, పైడిబాబు, గొంప వెంకటరావు, జుత్తాడ రామసత్యం తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

నగర పంచాయతీలో రూ.83.25లక్షలతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నగర పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం రూ.83.25 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడానికి కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు చైర్ పర్సన్ బంగారు సరోజిని వెల్లడించారు. శుక్రవారం నెల్లిమర్ల నగరపంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. నగరపంచాయతీలో సీసీ రహదారులు నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే కొత్త డంపింగ్ యార్డు ప్రహరీ నిర్మాణం, విద్యుదీకరణ, సీసీ రహదారి, బోరు ఏర్పాటుకు కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. ఇంటింటి చెత్తసేకరణకు 12 వాహనాలు రూ.2 లక్షల వ్యయంతో కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ బాలాజీ ప్రసాద్, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణకౌన్సిలర్లు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

కోలా సరిత కుటుంబాన్ని చిరంజీవులు పరామర్శ

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మున్సిపాలిటీలోని 5వ వార్డు కౌన్సిలర్ కోల సరిత తమ్ముడు హరి ప్రసాద్ మరణించగా తెలుసుకున్న పార్వతీపురం మాజీఎమ్మెల్యే, టిడిపి నియోజకర్గ ఇంచార్జ్ బొబ్బిలి చిరంజీవులు గురువారం సాయంత్రం పరామర్శ చేశారు. ఆయనతో పాటు అరకు పార్ల మెంటు ఉపాధ్యక్షులు గొట్టాపు వెంకటనాయుడు, మాజీ ఏఎంసి చైర్మన్ రెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ హబ్ ద్వారా యువతకు శిక్షణ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ వారి సారథ్యంలో స్కిల్‌హబ్ ప్రోగ్రాం ద్వారా ప్రభుత్వ ఐటిఐ సీతంపేట ట్రైనింగ్ సెంటర్ లో యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు సాయికుమార్ తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ సీతంపేట నందు ఉచిత స్వల్పకాలిక శిక్షణ తరగతులు కొరకు ఈ దిగువ పేర్కొనబడిన కోర్సులలో దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్- కనీస విద్యార్హత ఏనిమిదవ తరగతి, ఐటిఐ ఉత్తీర్ణత మరియు స్వింగ్ మెషిన్ ఆపరేటర్ (టైలరింగ్ కోర్స్) కనీస ఏనిమిది వ తరగతి ఉత్తీర్ణతగా పేర్కొనబడిన కోర్సులలో చేరుటకు 2 రోజుల్లోగా ధరఖాస్తు చేసి కోవాలన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు వారి యొక్క బయోడాటాతో పాటుగా విద్యార్హత ధృవపత్రాలు 2 పాస్ ఫోటోస్, ఆధార్ కార్డ్, బ్యాంక్ అక్కౌంట్ వివరములు తో ప్రభుత్వ ఐ.టి.ఐ, సీతంపేటకు హాజరై ధరఖాస్తులు చేసుకోవలసినదిగా కోరడమైనది. మరిన్ని వివరాల కొరకు 7993795796, 7032060773 నంబర్లను సంప్రదించాలన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష : ఎమ్మెల్యే

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: ప్రజా సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శుక్రవారం పార్వతీపురం మున్సిపాలిటీ, మండలంలోని చినబొం డపల్లి గ్రామ సచివాలయం కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం ఇంటి ఇంట ప్రచారంపై సచివాలయం ఉద్యోగులు, గృహసారథులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహించున్న నేపథ్యంలో వారం రోజులు ముందుగా వాలంటీర్లు, గృహ సారథులు అంతా కలిసి తమ క్లస్టర్ పరిధిలో గల ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు, లబ్ధిదారులకు కలుసుకుని జగనన్న సురక్ష కార్యక్రమం పై పూర్తి అవగాహన కల్పించి ప్రభుత్వం అందిస్తున్న 11 రకాల సేవలతో పాటు ఆ ఇంటిలో ఇంకేమైనా సమస్యలు ఉన్నా వాటిని జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ద్వారా సమాచారం చేయించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు, పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పలువురు కౌన్సిలర్లు, గండి శంకరరావు,ఎంపీటీసీ ఇంజరాపు రవి కుమార్, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఎంపిడిఓ రమేష్, మండల వైఎస్ఆర్ సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, భీమవరపు కృష్ణమూర్తి, ఎంపీపీ ప్రతినిధి శేఖర్, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ ఉద్యోగులు, కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సర్కిల్ రోమింగ్ ఏర్పాటుచేయాలి

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో గిరిజన ప్రాంతాల్లో నిర్మిస్తున్న టవర్లకు ఇంటర్ సర్కిల్ రోమింగ్ ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ సర్కిల్ రోమింగ్ ఏర్పాటు చేయడం ఒక నెట్ వర్క్ కు సంబంధించిన సిమ్, నెట్ వర్క్ కలిగి ఉంటే ఇతర నెట్ వర్క్ లను ఉపయోగించి మొబైల్ వినియోగించుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. దీని వలన నెట్ వర్క్ భాగుండటమే కాకుండ ప్రజలపై ఆర్థిక భారం పడదని ఆయన చెప్పారు. జియో, టెలికా సమన్వయంతో ఆరు ప్రదేశాల్లో మొబైల్ నిర్మాణం జరుగుతున్నాయి ఉందని, స్థల అప్పగింతకు బ్రిటిష్ త్వరగా చర్యలు చేపట్టాలన్నారు. బి.ఎస్.ఎన్.ఎల్ పనులు ప్రారంభించిన్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణపై జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు ఎక్కువగా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా వైద్యులను సర్దుబాటు చేయాలని ఆయన ఆదేశించారు. జూలై 7వరకు అమ్మఒడి కార్యక్రమాన్ని మండల స్థాయిలో నిర్వహించాలని ఆయన సూచించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బగాది జగన్నాథరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె. విజయ గౌరి, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నేటినుండి మున్సిపాలిటీలో గోధుమ పిండి పంపిణీ: జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లాలో పట్టణ ప్రాంతాలయిన పార్వతీపురం, పాలకొండ, సాలూరులలో జులై 1 నుంచి ఫోర్టిఫైడ్ గోధుమ పిండి పంపిణీ చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. ఫోర్టిఫైడ్ గోధుమ పిండిని దుకాలాలకు చౌక ధరల దుకాణాలకు సరఫరా చేస్తామని చెప్పారు. ప్రభుత్వం గోధుమ పిండి కిలో ధరను రూ.16 గా నిర్ణయించిందని, చౌక ధరల దుకాణాల వద్ద ఎం.డి.యు ఆపరేటరు ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. రేషన్ కార్డుదారులు అందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ఒక్కో రేషన్ కార్డుపై ఒక కిలో చొప్పున కిలో ప్యాకెట్ ను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. పార్వతీపురం పట్టణ ప్రాంతంలో 11,921 రేషన్ కార్డుదారులు, పాలకొండ పట్టణ ప్రాంతంలో - 7,884 రేషనుకార్డుదారులు, సాలూరు పట్టణ ప్రాంతంలో %--% 13,736 రేషన్ కార్డుదారులు వెరసి జిల్లాలో పట్టణ ప్రాంతాలలో - 33,541 రేషన్ కార్డుదారులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఫోర్టిఫైడ్ గోధుమ పిండిలో ఐరన్, ఫోలిక్ యాసిడ్ ధాతువులు ఆరోగ్యానికి మంచిదని దీనిని సద్వినియోగంచుకోవాలని ఆయన కోరారు.

ఆగ్రహంతో మండల సమావేశానికి దూరమైన సర్పంచ్‌లు : ఎమ్మెల్యే బుజ్జగింపు

విశాలాంధ్ర-సీతంపేట: స్థానిక ఐ టి డి ఏ కేంద్రంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా మండలంలో ఉన్నటువంటి 53 మంది సర్పంచులు, ఎంపీటీసీలు మండల సమావేశానికి హాజరు అవ్వకుండా తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తూ సమావేశ మందిరం బయట ప్రజాప్రతినిధు లంతా బయటాయించారు. తమ పంచాయితీ పరిధిలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు తమ ప్రమేయం లేకుండా వాలంటీర్ వ్యవస్థ ద్వారా పనులన్నీ చేపించుకుంటున్నారని, తాము దిష్టిబొమ్మల మిగులుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం నుండి తమ పంచాయితీలకు ఎటువంటి అభివృద్ధి నిధులు పూర్తిస్థాయిలో రాకపోవడంతో ప్రజలకు సమాధానం చెప్పలేక పంచాయితీల అభివృద్ధి చేయలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పాలకొండ ఎమ్మెల్యే కళావతి దృష్టికి తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే సర్పంచుల ఉద్దేశించి మాట్లాడుతూ మీ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మండల సమావేశంలో పాల్గొన్నారు. మొదటగా వ్యవసాయ శాఖపై సమీక్ష నిర్వహించగా ఏవో మన్మధరావు మాట్లాడుతూ 29 రైతు భరోసా కేంద్రాల్లో 10మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, ఈ సీజన్లో రైతులకు అందుబాటులో ఉన్న వరి విత్తనాలు గిరిజన రైతులకు 90 శాతం సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం తాసిల్దార్ నరసింహమూర్తి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా 11 పౌర సేవలు ఉచితంగా అందించడం జరుగుతుంది అని తెలిపారు, అదే విధంగా ఇప్పటివరకు 45 గ్రామాలు ఫారెస్ట్ పరిధిలో ఉన్నటువంటివి రెవెన్యూ పరిధిలోకి ప్రభుత్వం మార్పులు జరిగిందని తెలిపారు. అనంతరం గిరిజన సంక్షేమ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించగా రహదారులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే డీ ఈ. కృష్ణకుమార్ కు ఆదేశించారు, అభివృద్ధి పనులన్నీ ఈ ప్రభుత్వంలో పేద ప్రజలకు సకాలంలో చేపించడం జరుగుతుందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి ఆదినారాయణ, ఎంపీడీవో కే సత్యం, పి ఆర్ డిఈ లోకనాథం, ఐసిడిఎస్ పిఓ పి రమలక్ష్మి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సుంకరపల్లితో అనుబంధం ఎనలేనిది

బొబ్బిలి రాజా బేబీనాయన

విశాలాంధ్ర-సీతానగరం: బొబ్బిలి సంస్థానం లో తాత దగ్గర, నాన్న దగ్గర,తర్వాత మాతోనుకి విశ్వసేవలు అందించిన సుంకరపల్లి రామారావు మరణించడం చాలా బాధాకరమని బొబ్బిలి యువరాజు, మజీ మున్సిపల్ చైర్మన్, టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బేబీ నాయన తెలిపారు. మంచి నిజాయితీ పరుడిగా కాకుండా తనకు వ్యవసాయం నేర్పిన గురువుగా ప్రసాదరావు జ్ఞాపకాలు గుండెల్లో చిరస్మాయిగా ఉంటాయన్నారు. ఆయనతోఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

ప్రజలపై విద్యుత్ భారాలు మోపొద్దు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ట్రూ అప్ ఛార్జీల పేరుతో నెల, నెలా విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నారని, ప్రజలపై భారాలు వేయొద్దని మక్కువ విద్యుత్ లైన్ మెన్ కె మోహ రాంబాబ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగునాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణలు పేరుతో విపరీతంగా విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నారు అని అన్నారు ప్రతి నెల ఛార్జీలు పెంచడం తో ప్రజలు బ్రతక లేని పరిస్థితి లు ఏర్పడుతున్నాయని, ప్రజలు అందరూ విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మన్మధరావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.వై.నాయుడు, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి తాడంగి ప్రభాకర్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

గిరిజన రైతులకు చెందినవంటూ బియ్యం వ్యాపారుల పైరవీలు

రెండు ఆటోలలో తరలుస్తున్న 1150 కేజీల బియ్యం

పట్టుకున్న పట్టణ పోలీసులు

విశాలాంధ్ర-సాలూరు రూరల్: రెండు ఆటోలలో అక్రమంగా తరలిస్తున్న 1150 కేజీల పిడిఎస్ బియ్యాన్ని గురువారం రాత్రి పట్టణ పోలీసులు పట్టుకున్నారు. సాలూరు నుండి ఒడిస్సాలో రాళ్లగెడ్డ కు బియ్యం తరలిస్తున్నట్లు ఆటో డ్రైవర్లను పోలీసులు విచారణలో తెలియజేశారు. అయితే ఈ బియ్యం పిడిఎస్ బియ్యం కాదని ఒడిశా వాసులు తమ మిల్లులో ధాన్యం ఆడించి బియ్యాన్ని ఒడిశా తీసుకువెళ్తున్నారని గతంలో పలు పర్యాయాలు పిడియస్ రైస్ తో పట్టుబడ్డ పట్టణ మిల్లర్లు మరియు బియ్యం వ్యాపారులు ఒకరిద్దరు రంగంలోకి దిగి పైరవీలు చేయసాగారు. గిరిజన రైతులు పండించిన ధాన్యం సాలూరు లో తమ మిల్లు వద్ద ఆడించినట్లు రశీదు ని కూడా ఇచ్చి ఒడిశా తరలిస్తున్నామని ఇవి పూర్తిగా గిరిజన రైతులు పండించిన పంట అని, పిడియస్ రైస్ కాదని మిల్లర్లు వాదన. ఇటువంటి పరిస్థితుల్లో పట్టుకున్న బియ్యం పిడియస్ బియ్యమా కాదో తెలుసుకునేందుకు టెక్నికల్ టీమ్ ని సంప్రదించమని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని సియస్‌డిటి రంగారావు తెలిపారు. అంతవరకు పట్టబడిన ఆటోలు, బియ్యం పోలీసుల ఆధీనంలో ఉంచుతామని తెలిపారు. శనివారం సివిల్ సప్లై డిఎం కార్యాలయం నుండి సాంకేతిక నిపుణులు వచ్చి పిడిఎస్ బియ్యం, లేక రైతు పండించినవో నిర్ధారణ చేయనున్నారన్నారు. నిర్ధారణ అయిన తరువాత చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సియస్‌డిటి తెలిపారు. ఎన్నిమార్లు దాడులు జరుగుతున్నా పట్టణంలో యధేచ్ఛగా రవాణా జరుగుతుంది. అధిక లాభాల ఆర్జనతో పాటు ఒడిశా రాష్ట్రం తో సరిహద్దు ఉండటం వలన సులువుగా రాష్ట్రం దాటి తరలించడానికి అవకాశం ఉండటంతో పలు పర్యాయాలు పట్టుబడినప్పటికీ అక్రమ వ్యాపారం కొనసాగిస్తూనే ఉన్నారు. బియ్యం అవసరం లేని వారినుంచి చౌకగా కొనుగోలు చేసి వాటికి మెరుగుపట్టి ఒడిశా కి తరలిస్తున్నారు. ఇటువంటి అక్రమ వ్యాపారం చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదుచేసి, జైలు శిక్షతో పాటు భారీ మొత్తంలో జరిమానా విధిస్తే కొంతమేరకు అక్రమ వ్యాపారుల సంఖ్య తగ్గే అవకాశం ఉంటుంది. అలా కాకుండా చిన్నపాటి చర్యలు, తక్కువ జరిమానా విధించడంతో పాటు పట్టుకోవాల్సిన వ్యవస్థే పైరవీలకు అవకాశం కల్పించడంతో గతంలో పట్టుబడినవారే మరలా మరలా పిడియస్ బియ్యంతో అక్రమ వ్యాపారం చేస్తున్నారు. ఇటువంటి వారి సంఖ్య పట్టణంలో పదుల సంఖ్యలో ఉండటం గమనార్హం.

నేటి నుంచి జగనన్న సురక్ష శిబిరాలు

రోజు విడిచి రోజు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు
ఇంటింటికీ వెళ్లి నిర్వహించిన సర్వేలో 41,584 టోకెన్ల నమోదు
కార్యక్రమ షెడ్యూల్, ఇతర వివరాలను కలెక్టర్ నాగలక్ష్మి వెల్లడి

విశాలాంధ్ర-విజయనగరం, : ప్రజల సమస్యలను తెలుసుకొని అక్కడికక్కడే న్యాయమైన పరిష్కారం చూపేందుకు గాను క్షేత్ర స్థాయిలో నిర్వహించనున్న జగనన్న సురక్ష శిబిరాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయని, వాటికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి. ఎస్ పేర్కొన్నారు. జూలై ఒకటో తేదీ నుంచి రోజు విడిచి రోజు నెల రోజుల పాటు ప్రత్యేక శిబిరాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన ద్వారా కార్యక్రమ షెడ్యూల్‌ను ప్రకటించారు. జగనన్న సురక్ష సర్వేలో భాగంగా 50 సచివాలయాల పరిధిలో అధికార బృందాలు ఇంటింటికీ వెళ్లాయని, 41,584 టోకెన్లు నమోదయ్యాయని వివరించారు. వాటిలో 73 శాతం పరిష్కారానికి నోచుకు న్నాయని, మిగిలిన వాటికి శిబిరాల్లో పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. జిల్లా స్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకు ప్రతి ఒక్కరూ సరైన ప్రవర్తనా నియమావళి పాటిస్తూ ప్రజలకు మరింత చేరువయ్యేలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రారంభమయ్యే జగనన్న సురక్ష కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలను ముందుగానే గుర్తించి శిబిరం రోజు వాటికి సరైన పరిష్కారం చూపుతూ సంబంధిత ధృవ పత్రాలు మంజూరు చేయాలని సూచించారు. దీనికి గాను ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని 11 రకాల సేవలను మిషన్ మోడ్‌లో ప్రజలకు అందించాలని పేర్కొన్నారు. సురక్ష సర్వేలో భాగంగా ఇంటింటికీ వెళ్లి తెలుసుకున్న ప్రజా సమస్యలకు ఈ శిబిరాల వద్ద వాటి పరిష్కారానికి సంబంధించిన సర్టిఫికేట్లను అందజేయాలని సూచించారు.

41,584 టోకెన్ల నమోదు

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 50 సచివాలయాల పరిధిలోని సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి చేపట్టిన సర్వేలో వివిధ రకాల సేవలకు సంబంధించి శుక్రవారం సాయంత్రం నాటికి మొత్తం 41,584 టోకెన్లు నమోదైనట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో 73 శాతం సమస్యలకు పరిష్కారం లభించిందని, మిగిలిన వాటికి క్షేత్ర స్థాయిలో నిర్వహించే ప్రత్యేక శిబిరాల్లో పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అత్యధికంగా విజయనగరం అర్బన్ నుంచి 4,002 టోకెన్లు నమోదయ్యాయని, అతి తక్కువగా నెల్లిమర్ల అర్బన్ నుంచి నమోదైనట్లు వెల్లడించారు. విజయనగరం తర్వాత సంతకవిటి నుంచి అత్యధికంగా 3,484 టోకెన్లు నమోదయ్యాయని తెలిపారు. జూలై నెలాఖరు వరకు సర్వేతో పాటు శిబిరాలు జరుగుతాయని కలెక్టర్ వివరించారు. సర్వేలో గుర్తించిన అంశాలు కేటగిరీల వారీగా ఆయా విభాగ అధికారుల లాగిన్లలో ఓపెన్ అవుతాయని, ఆ మేరకు పరిష్కార చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

ప్రతి మండలం నుంచి రెండు బృందాలు

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలం నుంచి రెండు బృందాలు ఆయా సచివాలయాల పరిధిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఒక్కో మండలంలో రెండు సచివాలయాల పరిధిలో ఎంపీడీవో అధ్యక్షతన ఒక బృందం, తహశీల్దార్ అధ్యక్షతన మరొక బృందం ఈ శిబిరాలు నిర్వహిస్తాయని వెల్లడించారు. జనాభా తక్కువగా ఉన్న సచివాలయాల పరిధిలో ఎంపీడీవో, తహశీల్దార్ సంయుక్త ఆధ్వర్యంలో ఒక్క చోటే శిబిరం నిర్వహించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తారని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా జరిగే కార్యక్రమాలను డీఎల్‌డీవో నిర్మలా దేవి పర్యవేక్షించనున్నారని వెల్లడించారు. ఉచితంగా 11 రకాల సేవలు : 1) ఆదాయ ధ్రువీకరణ పత్రం, 2) డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, 3) ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు), 4) మరణ ధ్రువీకరణ పత్రం, 5) మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, 6) కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, 7) ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, 8) ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, 9) కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ), 10) వివాహ ధ్రువీకరణ పత్రం (పట్టణ ప్రాంతాల్లో అయితే 90 రోజుల్లోగా, గ్రామీణ ప్రాంతాల్లో 60 రోజుల్లోపు), 11) ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో కొంత మంది సభ్యుల పేర్ల తొలగింపు.,

శిబిరాల వద్ద ప్రత్యేక డెస్కులు

జగనన్న సురక్ష పేరుతో నిర్వహించే శిబిరాల వద్ద ప్రజల నుంచి వచ్చే వినతులను స్వీకరించేందుకు, పరిష్కారం చూపేందుకు అనుగుణంగా నాలుగు ప్రత్యేక డెస్కులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. వాటిలో రిజిస్ట్రేషన్ డెస్క్, వెరిఫికేషన్ డెస్క్, సర్వీస్ రిక్వెస్టు డెస్క్, జగనన్నకు చెబుదాం డెస్క్ ఉంటాయని ప్రకటనలో పేర్కొన్నారు. ...

మాతృభూమి సేవా సంఘం కిడ్నీ వ్యాధిగ్రస్తునికి సాయం

విశాలాంధ్ర-గుర్ల : మండలంలో పున్నపురెడ్డి పేట గ్రామానికి చెందిన చిట్టీ లచ్చుమ్ అనే అతనికి కిడ్నీవ్యాధితో బాధపడుతున్న సమస్యను అదే గ్రామం కీ చెందిన గుర్ల మండలం మాతృభూమి సేవా సంఘం ఇంచార్జ్ తిమానాన రాంబాబు సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు దృష్టిలో పెట్టగానే అతను చీపురుపల్లి నియోజకవర్గం సంఘం ఇంచార్జ్ పైడినాయుడు తో మాట్లాడి పెషేంట్ నీ విశాఖపట్నం ఫ్రీంద హాస్పిటల్ కీ పంపించి డాక్టర్ వంశీదార్‌తో మాట్లాడి వివిధ హాస్పిటల్ లో లక్ష రూపాయలుకు పైగా ఖర్చవుతుంది అని చెప్పడంతో అతితక్కువ డబ్బులు 40వేలకి మాట్లాడి అ డబ్బులు కూడా పెషేంట్ కీ లేకపోవడంతో మాతృభూమి సేవాసంఘం దాతలు మంచి మనస్సుతో సహాయం చేయడం తో హాస్పిటల్ కీ వెళ్లి హాస్పిటల్ బిల్లు కొంత చెల్లించారు. మిగతా డబ్బులు కూడా దాతలు సహాయంచేస్తే పెషేంట్ కీ సహాయం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఉదేశ్యంచి డాక్టర్ వంశీదార్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థల సహాయంతో పేద ప్రజలకు సహాయం చేయడం దేవుడు వైద్యుడు గా నాకు ఇచ్చిన అదృష్టం గా భావిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమం ఉదేశ్యంచి పైడినాయుడు మాట్లాడుతూ సంఘం పిలుపు మేరకు సహాయం చేసిన దాతలుకు దానికి సహాయం చేసిన వైద్యులు వంశీదార్ పుత్రేవుకు జన్మ జన్మలకు ఋణపడి ఉంటాము అన్నారు.. సంఘం అంటే ఒక్క భరోసా బాధ్యత అని మాతృ భూమి సేవాసంఘం మాకు నేర్పి ఆపదలో ఉన్న వాళ్ళని అదుకోవాలి అని మాకు తెలియచేసిన సంఘం నాయుకులకు అభినందనలు తెలుపుతూ.. మన పని మనం చేసుకుంటూ నిరుపేదలకు సేవా కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించాలని చీపురుపల్లి నియోజకవర్గం సంఘం ఇంచార్జ్ పైడినాయుడు అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు వంక రామాంజు నాయా సురేష్ భాస్కర్ పెషేంట్ కుమార్తె బంగారమ్మ పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమన్వయం తో పనిచేయాలి

డిఐఓ డాక్టర్ టి.జగన్మోహన్

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: మాతా,శిశు ఆరోగ్య శ్రేయస్సు కోసం వైద్య సిబ్బంది సమిష్టి బాధ్యత తో కృషి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన కొత్తగూడలో ఆశా కార్యకర్తలకు,వైద్య సిబ్బందికి నిర్వ హించిన సమావేశంలో పాల్గొని పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ ప్రతి వైద్య సిబ్బంది వారి పరిధిలో ఉన్న గర్భిణీ ల్లో ఆరోగ్య పరంగా ఏవైనా ప్రమాదకర సూచికలు(హై రిస్క్) ఉంటే వెంటనే గుర్తించాలని, ప్రసవ సమయం దగ్గర పడుతున్న కొద్దీ మరింత నిశిత పర్యవేక్షణ చేయాలని, తరచుగా ఆరోగ్య పరిశీలన చేయాలన్నారు. ఈ వివరాలను తక్షణమే మాతా శిశు సంరక్షణ కార్డులోనమోదు చేసి, నివేదికలను ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. నెగెటివ్ బ్లడ్ గ్రూప్ గా గుర్తించిన గర్భిణీలకు ముందస్తుగానే తగు రక్త నిల్వల ఏర్పాటు, డోనార్లను సిద్ధం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఆశా కార్యకర్త వారికివ్వబడిన మొబైల్ లో ఇ-ఆశా యాప్ ప్రతి రోజూ ఉపయోగిం చాలని అందులో ఈసి(అర్హులైన జంట),హెచ్ బి ఎన్ సి,హెచ్ బి వై సి, వి హెచ్ ఎస్ ఎన్ సి యాప్ లలో సంబంధిత వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఈ అంశాలపై డిఐఒ జగన్మోహనరావు వారికి వివరించారు. వీటిలో నవజాత శిశువులను షెడ్యూలు ప్రకారం గృహ సందర్శన చేసి ఆ ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని, అదేవిధంగా పిల్లలకు వేస్తున్న ఐరన్ సిరప్స్, విటమిన్ ఎ ద్రావణం, టీకాలు మొదలగు వివరాలను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎమ్.బుద్దేశ్వరరావు, సూపర్ వైజర్స్ పద్మ, లక్ష్మీ ,సింహాచలం, ఎర్రమ్మ, జయగౌడ్, ఎ ఎన్ ఎమ్ లు, సిహెచ్ఓ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయం, రైతు భరోసా కేంద్రం నూతన భవనాలు

ప్రారంభించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంతోనే రాష్ట్రఅభివృద్ధి, సంక్షేమం, సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని కాశిందొర వలస గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, నూతన భవనాలు ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శంబంగి హాజరై ప్రారంభించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరు కాబడిన సీసీ డ్రైనేజీలు నిర్మాణానికి ఎమ్మెల్యే శంబంగి భూమిపూజ చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ని గెలిపించడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శంబంగి లక్ష్మీ,వేణుగోపాలనాయుడు,వైస్ ఎంపీపీ అరసాడ శంకర్రావు, జడ్పీటీసీ సంకిలి శాంతకుమారి,సర్పంచులు కరణం దాలమ్మ, జాగరపు శ్రీనివాసరావు,ఎంపీటీసీ గొర్లి తిరుపతిరావు, వ్యవసాయ శాఖ ఏడిఏ శ్యామ్ సుందర్ రావు ,జేసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర్, వైసీపీ నాయకులు కడుపుకుటి సూర్యారావు,ఉత్తరావల్లి అప్పలనాయుడు,ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శిఖర గ్రామంలో గడపగడప కార్యక్రమం

గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య

విశాలాంధ్ర-గంట్యాడ: మండలంలో గల ఏకైక గిరిజన గ్రామపంచాయతీ దిగువ కొండపర్తి పంచాయతీకి చెందిన సంబంధిత శివారు గ్రామాల్లో గడప గడప మన ప్రభుత్వంకార్యక్రమం స్థానిక గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య ఆధ్వర్యంలో శుక్రవారంసందర్శన మరియు సమావేశము జరిగినది. ఎమ్మెల్యే వ్యక్తిగతంగా గ్రామంలో గల ప్రతి గడపను సందర్శించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సరిగ్గా సకాలంలో సరిగా అందుతున్నవో లేదో ఆరా తీయుట జరిగినదిఅని గ్రామంలో నివసి స్తున్న గిరిజనుల సమస్యలు ముఖ్యంగా ఆర్ ఓ ఆర్ పట్టాలు గ్రావెల్ రోడ్లు కరెంటు సమస్యలు బ్రిడ్జి నిర్మాణము త్వరితగతిన పూర్తి అవుట కొరకు పరిష్కారం కోసం గ్రామస్తులు విన్నవించారు వెంటనే ఆ సమస్యలను పరిష్కరించవలెనని అధికారులకు సూచనలు చేసి ఆదేశించారు. స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన ఇంకనూ గిరిజనుల కష్టాలు తీరలేదని ఆవేదన చెందారు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన కాలంలో ముఖ్యంగా గిరిజనులకు సంబంధించిన అనేక సమస్యలు పరిష్కారము అగుట సంతోషించవలసిన పరిణామమని ఎమ్మెల్యే అన్నారు గిరిజను లందరూ ముఖ్యమంత్రి పరిపాలన విధానాలకు బాసటగా నిలవాలని కోరారుప్రభుత్వ పథకాలైన అమ్మఒడి చేయూత ద్వారా గిరిజనులకు కార్పొరేటర్ స్థాయి వైద్యము కల్పిస్తుందని మరియు మీరు బాధ్యతాయుతంగా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సక్రమంగా వినియోగించుకుని మైదాన ప్రాంత నివాసులతో వ్యక్తిగత అభివృద్ధి సాధించవలెనని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పిరుబండి జైహింద్ కుమార్ జడ్పిటిసి వర్రి నరసింహమూర్తివైయస్ఆర్సీపీ మహిళా నాయకురాలు శోభ హైమావతి వైసిపి నాయకులు కే ఈశ్వరరావు ఎస్ సత్తిబాబు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు సంబంధిత సమస్యల శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహిళను వేధించిన కేసులో వ్యక్తికి 8ఏళ్ళ జైలు

విశాలాంధ్ర-జామి: వివాహిత మహిళను వేదించిన కేసులో ఓవ్యక్తికి 8 ఏళ్ళ జైలు శిక్ష పడింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని శిరికిపాలెం గ్రామా నికి చెందిన కుంచంగి రఘు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఓవివాహిత మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించే వాడు. ఆమెకు అసభ్యమన మెసెజ్‌లను, మార్ఫింగ్ ఫొటోలను ఫోన్‌లో పంపిస్తూ ఆమెను ఇబ్బంది పెట్టేవాడు. చివరకు విసిగిపోయిన ఆమె కుటుంబసభ్యుల సూచన మేరకు జామి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇదంతా 2016లో జరిగింది. ఈకేసును ఆనాడు ఎస్ఐగా పనిచేస్తున్న షేక్ ఘని నమోదు చేసి దర్యాప్తు చేసారు. ఈకేసు ముగింపు దశకు రావడంతో శుక్రవారం ఎస్‌కోట కోర్టులో విచారణ జరిగింది. కేసులో నేరం రుజువు కావడంతో ముద్దాయి రఘుకు 40వేల రూపాయాల జరిమానా, 8ఏళ్ళ జైలు శిక్ష విదిస్తూ మెజిస్ట్రేట్ ఎంఎస్ఎస్. వాణి తీర్పు చెప్పారు. వెంటనే ముద్దాయిని విశాఖ సెంట్రల్ జైలుకు తరలించినట్లు జామి ఎస్ఐ వీరబాబు తెలిపారు.

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగనన్న సురక్ష పోస్టర్లను ఆవిష్కరించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో అర్హత గల ప్రతి ఒక్కరికకీ సంక్షేమ పథకాలను అందిస్తూ వున్నా ఇంకా ఎవరైనా మిగిలిపోయి నట్లయితే అర్హత వున్న వారందరికీ అర్హత కల్పించే లక్ష్యంతో మండలములో రేపు అనగా తేదీ జులై 1 నుంచి గ్రామ సచివాలయాల వద్ద జగనన్న సురక్ష పేరుతో శిబిరములు నిర్వహించనున్నట్లు మరియు ఈ క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ఎండీఓ ఎస్ రామకృష్ణ తెలిపారు. 'జగనన్నకు చెబుదాం'కు అనుబంధంగా సమస్యల పరిష్కారానికి నాలుగు వారాల పాటు ఈ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలియ జేయడం జరిగింది. ఇందులో భాగంగా కుల, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లతో పాటు ఆదాయ ధ్రువీకరణ, డేట్ ఆఫ్ బర్త్, మరణ ధ్రువీకరణ, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్, మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, మ్యారేజ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్‌సీ), కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్ల తొలగింపు వంటి 11 సర్వీసులు ఉచితంగా అందజేయబడతాయి అనియు, వినతుల స్వీకరణ, రిజిస్ట్రేషన్లు, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్టులకు వేరువేరు డెస్కులను ఏర్పాటు చేస్తారని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చంద్రబాబును ప్రజలు ఆశీర్వదించాలి : టీడీపీ

విశాలాంధ్ర-బొండపల్లి: మండలంలోని పెద్ద పేట గ్రామంలో గల చెరువు పనులు చేస్తున్న ఉపాధి హామీ పథకం వేతన్దారులకు మజ్జిగతో పాటు శీతల పానీయాలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ శుక్రవారం పంపిణీ చేశారు అనంతరం ఆయన వేతనందారులతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని కాపాడగలరని అందుకు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు ఎండ తీవ్రతతో టెంట్లు లేకపోవడం వల్ల ఆవేదన వ్యక్తం చేశారు గత టిడిపి హయంలో పనిముట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పైల శ్రీనివాసరావు పార్టీ నాయకులు లంక చిన్నమనాయుడు లంక సత్యనారాయణ సత్తిబాబు గౌరీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మంచిగా బోధించి ఉత్తమ ఫలితాలకు కృషి చేయాలి

విశాలాంధ్ర-బెలగాం : ఫిజికల్ సైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో తయారుచేయబడిన పిఎస్ టీచింగ్ డైరీని శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజికల్ సైన్స్ టీచర్స్ అందరూ విద్యార్థులకు మంచిగా బోధించి మంచి ఫలితాలు రావడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ తరపున లక్ష్మణ్, కిరణ్, మల్లిఖార్జున్, సతీష్ రాజు, శ్రీనివాస్, అశోక్, తిరుపతి, గౌరీ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ లక్ష్యం కలిగి ఉండాలి

విశాలాంధ్ర-కురుపాం: విద్యార్థులు ఉత్తమ లక్ష్యం కలిగి ఉంటూ న్యాయ చట్టాలు పై పాఠశాల స్థాయి నుండి అవగాహనా పొందాలని కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.రోహిణీ రావు సూచించారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల న్యాయ సహాయ సంస్థ ఆద్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా బాలల చట్టాలు ,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన ,సమాజ శ్రేయస్సు కు విద్యార్థులు బాధ్యత లను వివరించారు. పాఠశాల వయస్సు చిన్నారులతో వెట్టి చాకరి , దుఖానాల్లో పనులు చేయించటం చట్టవ్యతిరేకమైన చర్యలు గా తెలిపారు. చిన్న పిల్లలు కు వ్యసనాలకు బానిస చేయుట ,మాదకద్రవ్యాలు నేర్పిన వారికి కఠినంగా శిక్షించాల్సి ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో న్యాయ వాదులు బి.చంద్ర మౌళి ,కుమారస్వామి ,అశోక్ ,స్రవంతి లోక్ అదాలత్ మెంబర్ జి.వెంకటరావు ,అంధవరపు కోటేశ్వరరావు ,ప్రధానోపాధ్యాయులు టి.శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

మక్కువ మండలంలో పోలవరం పోరు యాత్ర

విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో పోలవరం పోరు యాత్ర సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సంఘీభావ నిధి సిఐటియు మండల కమటీ ఆధ్వర్యంలో వసూళ్ల చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్వై నాయుడు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ అని లక్షల ఎకరాలు భూములకు నీరందిస్తుందని వేల కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేస్తున్నాయని 3 లక్షల ఎకరాల భూమిని నిర్వాసితులు త్యాగం చేస్తుంటే వారికి నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వడం లేదని నష్టపరిహారం ఇచ్చేవరకు జరిగే పోరాటానికి ప్రజలందరూ సహాయం అందించాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగునాయుడు, ఎం మన్మదరావు, అంగన్ వాడి నాయుకుల ఎల్. దాలమ్మ, విఆర్ ఏ నాయుకులు క్రిష్ణ పాల్గొన్నారు.

సెంచూరియన్ లో ఆచరణాత్మక విధానంలో బోధన

విశాలాంధ్ర-నెల్లిమర్ల: సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో సంప్రదాయ విధానంలో కాకుండా ఆచరణాత్మక విధానం లో బోధన ఉంటుందని ఆ విశ్వవిద్యాలయ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు స్పష్టం చేశారు. నూతన కార్యవర్గం బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా శుక్రవారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నైపుణ్యాలను నేర్పేవిధంగా ఇక్కడ బోధన ఉంటుందని చెప్పారు. ఇక్కడ విద్యార్థులకు అవసరమైన అన్ని ప్రయోగశాలలు ఉన్నాయన్నారు. ఇక్కడ వ్యవసాయ నిలువు గోపురాలు తయారు చేసేందుకు ఆస్ట్రేలియా నుంచి ఒక కంపెనీ ముందుకు వచ్చిందన్నారు. ఇక్కడ తయారు చేసిన వాటిని ఆస్ట్రేలియా, ఆఫ్రికా తదితర దేశాలకు ఎగుమతి చేయనున్నామని వివరించారు. ఇదిలా ఉండగా ఈ రోజు నుంచి ఛాన్సలర్ గా ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ గా డాక్టర్ పి.కె.మహంతి, రిజిస్ట్రార్‌గా డాక్టర్ పల్లవి బాధ్యతలు చేపట్టనున్నారని వివరించారు. నూతన ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ ఈ ఏడాది నాక్ గుర్తింపునకు వెళ్లనుం దన్నారు. నాక్ 'ఎ' ప్లస్ ప్లస్ సామర్థ్యానికి తగ్గట్టుగా అందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో నూతన వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.కె.మహంతి, నూతన రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, ప్రస్తుత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిఎస్వి రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎంఎల్ఎన్ ఆచార్యులు, డీన్ ప్రొఫెసర్ కెవిజి కృష్ణమూర్తి, డీన్ సన్నీడియోల్, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ పలువురు అధ్యాపక, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో గొల్లూరు లావణ్యకు ప్రథమ స్థానం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: సాంఘిక సంక్షేమ కళాశాల ఎస్.కోట బాలికల వసతిగృహంలో చదువు తున్న గొల్లూరు లావణ్య (వెటర్నరి- ఇంటర్ ఓకేషన్) కు 500 మార్కులకు గాను 482 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమస్థానం లో నిలిచినది. ప్రథమ స్థానంలో మార్కులు సాధించిన లావణ్యను డీడీ, ఏఎస్డబ్ల్యూఓ, హెచ్డబ్ల్యూఓ విజయనిర్మలలు అభినందించటంతో పాటు రూ.1000నగదును అందించి శుక్రవారం సత్కరించారు. అలాగే 465మార్కులు సాధించిన డి.మీనాక్షికి రూ.500నగదు బహుమతిని అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఏఎస్డబ్ల్యూఓ బి. రామానందం మాట్లాడుతూ విద్యార్థినిలు చదువులో బాగా రాణించి కళాశాలకు, వసతి గృహానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రారంభమైన ఖరీఫ్ పొడిదుక్కులు

విశాలాంధ్ర-వంగర: జూన్ 30 మండలంలో ఖరీఫ్ పొడి నారు మల్లు దుక్కులు ప్రారంభమయ్యాయి. ఈపాటికే నారుమల్లు పోత సమయం అయినప్పటికీ సరియైన వర్షాలు పడక ఆ యుకట్టు రైతులు వర్షాలకోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలోకి ఋతుపవనాలు ప్రవేశించి నప్పటికీ ఇక్కడ వర్షాభావ పరిస్థితులు వల్ల ఖరీఫ్ సాగుకు సకాలంలో అనుకూలించకపోవటంతో రైతుల్లోఆందోళనలు మొదలైంది. దీంతో దిక్కుతోచని రైతులు ఎండుదుక్కులు దున్ని నారు మల్లు సిద్ధం చేస్తూన్నారే తప్ప విత్తనాలు మండలంలో చల్లిన దాఖలాల్లేవు. ఈ మండలంలోపల్లపు భూములు సుమారుగా 13 వేల ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారు. మొత్తం 29 గ్రామపంచాతీల్లో కూడా ఎక్కడ చూసినప్పటికీ వరినారుకు నీరులేదు.

ముగిసిన శ్రీమరిడిమాంబ పండగ సంబరాలు

ఉత్సాహంగా సాగిన ఎడ్లపరుగు ప్రదర్శన
అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వావిలపాడు గ్రామ ఇలవేల్పు శ్రీమరిడిమాంబ అమ్మవారి పండగ సంబరాలు శుక్రవారం నాటితో ముగిసాయి. బుధ, గురువారాలలో అమ్మవారి తొలేళ్ళ ఉత్సవాలు, గురువారం రథయాత్ర సంబరాలు వైభవంగా జరగగా శుక్రవారం నాడు మధ్యాహ్నం 3గంటలనుంచి ఎడ్ల పరుగు ప్రదర్శన ఉత్సాహంగా జరిగాయి. ఈ ఎడ్లపోటిల్లో సుమారు 18ఎడ్ల జతలు పాల్గొనగా మొదటి బహుమతిగా పావుతులం బంగారం అందించగా మిగిలిన తొమ్మిది మంది విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఎడ్ల పోటీలను డీసీసీబీ చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు, గ్రామ పెద్దలు గోగాధ చిన్నబ్బినాయుడు, బీల సతీష్, గుంటుపల్లి దేముడునాయుడు, గండి పవన్, చలుమూరి అశోక్ తదితరుల సారథ్యంలో ఉత్సాహంగా సాగాయి. కాగా అమ్మవారి ఘటాల ప్రదర్శన, అమ్మవారి రదోత్సవంభక్త జనరంజకంగా జరిగాయి. అలాగే బాలు రైడర్స్ వారిచే ప్రదర్శించిన డాన్స్ బేబీ డాన్స్ నృత్య ప్రదర్శనలు అందరిని విశేషంగా

రవీంద్ర భారతి విద్యాసంస్థను సీజ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

ఎల్.కెజి, యుకెజికి పూర్తిగా అనుమతులు లేవు
2023-24 విద్యాసంత్సరం పాఠశాలకు రెన్యువల్ అనుమతులు లేవు
ఎస్ఎఫ్ఐ పరిశీలనలో ఆలస్యంగా బయటపడ్డ వైనం

విశాలాంధ్ర-బెలగాం : ప్రభుత్వ నిబంధనలు గాలికి వదిలి యధేచ్ఛగా, విచ్చలవిడిగా ఫీజులు పెంచుకుంటూ పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అక్రమంగా అందిస్తూ, ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలను నడిపిస్తున్న రవీంద్రభారతి విద్యాసంస్థను సీజ్ చేయాలని, యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక పార్వతీపురంలో గల రవీంద్ర భారతి పాఠశాలను ఎస్ఎఫ్ఐ కమిటీ సందర్శించి విద్యార్థుల పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఫీజుల వివరాలపై సర్వే చేపట్టారు. ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు లేకపోవడంతో పాఠశాలలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి. పండు, జిల్లా ఉపాధ్యక్షులు కె. రాజు, సిహెచ్ సింహాచలం మాట్లాడుతూ రవీంద్ర భారతి పాఠశాలలో ఫీజుల దోపిడీ చాలా అధికంగా ఉందని, అంతేకాకుండా ప్రత్యేక పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అదనంగా మరి కొంత ఫీజులు వసూలు చేపడుతున్నారని, పుస్తకాలు, యూనిఫాం, బూట్లు కూడా పాఠశాలలోనే కొనాలనే నిబంధనతో వేలకు వేలు దోచుకుంటున్నారని చాలా దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రతీ విద్యాసంత్సరం విద్యాసంస్థను రెన్యువల్ చేసుకోవలసి ఉందని, కాని రవీంద్రభారతి స్కూల్ మాత్రం ఎటువంటి రెన్యువల్స్ అనుమతులు పొందలేదని ఇది విద్యార్థులను, విద్యాశాఖ అధికారులను మోసం చేయడమేనని వాపోయారు. స్కూల్ స్థాపితం ప్రారంభం నుండి ప్రైమరీ తరగతులకు (ఎల్ కెజి, యుకెజి) అసలు అనుమతులు మంజూరు లేదని కానీ ఇక్కడ తరగతులు నిర్వహించి వేలల్లో ఫీజులు వసూలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం విద్యార్థుల ఫీజుల వివరాలు నోటీసు బోర్డులలో పెట్టాలని, పుస్తకాలు అమ్మరాదని, 20 శాతం పేద విద్యార్థులకు ఎటువంటి ఫీజులు కట్టించుకోకుండా ఉచిత విద్యను అందించాలనే నిబంధనలు ఉన్నపటికీ రవీంద్ర భారతి పాఠశాలలో ఏవి అమలులో లేవని మండిపడ్డారు. ఈ సమస్యలపై మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ కు సమాచారమివ్వగా, స్పందించిన ఆయన సంఘటన స్థలానికి విచ్చేసారని సమస్యలపై అరా తీసి, యాజమాన్యంను నిలదీశారన్నారు. వారం రోజుల లోపు పాఠశాలను మూసివేయ్యాలని అధికారికంగా ఉత్తర్వులను యాజమాన్యంకు అందించారు. అనంతరం పుస్తకాలు అమ్ముతున్న గదిని సీజ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను సందర్శించి తగిన చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె. భాస్కర్, బి. గంగారావు పాల్గొన్నారు.

వచ్చే సమావేశాలకు అన్ని సమస్యలు పరిష్కరించాలి



విశాలాంధ్ర-రేగిడి : సర్వసభ్య సమావేశానికి పూర్తిస్థాయిలో అధికారులు గైర్హాజర్‌తో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం కరువు అవడంతో పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ మండిపడ్డారు. గైర్హాజరైన అధికారులపై చర్యలకు తీర్మానం చేసి కలెక్టర్ కు ఫిర్యాదు చేయాలని వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు కు సూచించారు... ఈ మేరకు శుక్రవారం రేగిడి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ధార అప్పల నరసమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.. వచ్చే మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కాకుంటే కలెక్టర్ కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.. అన్ని శాఖ అధికారులతో ఎంపీ పనితీరును అడిగి తెలుసుకుని, సమస్యలు ఉన్న గ్రామాలపై తక్షణ పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశించారు. విద్యాశాఖ చర్చలో భాగంగా ఎంఈఓ వరప్రసాదరావు మాట్లాడుతూ 1,2 విడతల్లో నాడు నేడు పనులు చేపడుతున్నామని, 18 పాఠశాలకు బిల్లులు పెండింగులో ఉన్నాయని అన్నారు. మూడవ విడతలో ప్రతిపాదన పంపించినట్లు సభకు తెలిపారు.. పనులు వేగవంతం చేయాలని ఎంపీ సూచించారు.. ఆర్డబ్ల్యూఎస్ శాఖపై జేఈ శ్రీ చరణ్ మాట్లాడుతూ జలజీవన్ పథకంలో మూడు విడతలగా 39 గ్రామపంచాయతీలో ఇంటింటికి కులాయి ఏర్పాటుకు 37 కోట్లు మంజూరు అయ్యాయని, పనులు ఇప్పటికే ప్రారంభించి కొన్ని గ్రామాల్లో పూర్తి చేసామన్నారు..ఉంగరాడ,కోడిశ, మునకలవలస, కందిస గ్రామాలకు అవసరం మేరకు బోర్లు వేయాలని సూచించారు.. విద్యుత్ శాఖ సంబంధించి ఏఈ. అప్పారావు మాట్లాడుతూ లో వోల్టేజ్ సమస్య ఉందని సభ దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని గ్రామాలకు బిల్లులు చెల్లించాలని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. ఉపాధి పథకం ఏపీవో హరినాథ్ మాట్లాడుతూ 16,520 మంది జాబు కారులకు పనులు కల్పిస్తున్నామన్నారు. రెవెన్యూ శాఖ చర్చలో తహసిల్దార్ టి. కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంలో ఏడు రకాల సర్వీసులు ప్రజలకు అందిస్తున్నామన్నారు. మండల జేఈ రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో 25 సచివాలయాలకు 17 సచివాలయాలు నిర్మాణంలో ఉన్నాయని, ప్రస్తుతం ఆరు చోట్ల పూర్తయినట్లు తెలిపారు. ఈ ఆరింటికి ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని ఎంపీ మండల ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఆదేశించారు. ఆర్.బి.కె, హెల్త్ క్లినిక్ లకు గుత్తేదారులు రావడంలేదని అందుకే నిర్మాణాలు చేపట్టేందుకు ఆలస్యం అవుతుందని సభలో పేర్కొన్నారు.. ఇరిగేషన్, మత్స శాఖ, ఆర్టీసీ, ఉద్యానవనం, ఎక్సైజ్, మరికొన్ని శాఖలు గైర్హాజరు. మరికొన్ని శాఖలు చర్చకి రాలేదు. సమావేశానికి సభ్యులు కానివారే ఎక్కువమంది కనిపించారు.. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంతు, వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, తహసిల్దార్ టి కల్యాణ చక్రవర్తి, ఇన్చార్జి ఎంపీడీవో నాగమణి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండల నాయకులు, అధికారులు ఉన్నారు..

అందరికీ పథకాల లబ్ధే జగనన్న సురక్ష లక్ష్యం

ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జోనల్ ఇన్చార్జి వి.ఎస్.ప్రసాద్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి, వాటిలో 99 శాతం హామీలను పారదర్శకంగా అమలు చేశారని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, జోనల్ ఇన్చార్జి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అమలు చేస్తున్న కార్యక్రమాలకు కొనసాగింపుగా రాష్ట్రంలో మిగిలిన 1 శాతం మంది ప్రజల్లో కూడా ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే, వారికి పథకాలు అందించడంతోపాటు, అవసరమైన సర్టిఫికెట్లను మంజూరు చేయాలన్న ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. శుక్రవారం శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి నివాసం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.. ప్రజా సమస్యలను పరిష్కరించడం, అవసరమైన ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడం, సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి వారికి త్వరితగతిన అవి అందేలా చేయడమే అని చెప్పారు. వాలంటీర్లు వారి పరిధిలోని ప్రతి ఇంటినీ సందర్శిస్తారని, ఇంటి యజమానితో మాట్లాడి.. ప్రభుత్వ సేవలకు సంబంధించి వారి సమస్యలను తెలుసుకుంటారని వివరించారు. సమస్యలేవైనా ఉన్నా, సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల అర్హతను గుర్తించి ఆ వివరాలను నమోదు చేసుకుంటారని వెల్లడించారు. దీంతో పాటు సదరు పథకానికి దరఖాస్తు చేయడానికి అవసరమైన పత్రాలను కుటుంబ సభ్యుల నుంచి వాలంటీర్లు తీసుకుని స్థానిక సచివాలయంలో అందజేస్తారన్నారు. సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలు, సేవలు అందుకోవడం కోసం అవసరమైన కుల, ఆదాయ, బర్త్, డెత్, మ్యారేజ్, ఫ్యామిలీ, లావాదేవీ మ్యుటేషన్లు(భూ హక్కు పత్రాలు), ఆధార్ కార్డుకు ఫోన్ నంబర్ అనుసంధానం, పంట సాగు కార్డులు, కొత్త రేషన్ కార్డు, రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు ఇలా అన్ని రకాల సర్టిఫికెట్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని చెప్పారు. జులై 1 నుంచి 30 రోజుల పాటు జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహిస్తారని తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల సంక్షేమ విప్లవంలో ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలిపోరాదన్న లక్ష్యంతో ఈ సురక్ష పనిచేస్తుందన్నారు. అర్హులైన ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సరిగ్గా ఎన్నికలకు కేవలం 9 నుంచి 10 నెలల సమయం ఉందని, ఈ తరుణంలో సురక్ష వంటి పథకాన్ని తీసుకురావాలంటే తెగింపు, నిబద్ధత, నిజాయితీ ఉండాలన్నారు . అవన్నీ పుష్కలంగా ఉన్న సీఎం జగన్ ధైర్యంగా ప్రజల దగ్గరికి అధికారులను, వాలంటీర్లను పంపి వారి సమస్యలను ఇంటి దగ్గరే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు. ప్రజల గురించి ఇంత ప్రేమగా.. బాధ్యతగా ఆలోచించే ముఖ్యమంత్రి, నాయకుడు సీఎం జగన్ కాకుండా ఇంకెవరూ ఉండరని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నగర అధ్యక్షులు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి. రాజేష్, మండల అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, జోనల్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకులు తమన్న శెట్టి, కృష్ణారావు, అల్లు చాణక్య, ముచ్చు శ్రీను, బొద్దాన అప్పారావు, ఎవర్ణ కుమారస్వామి, బాల బ్రహ్మారెడ్డి, దుబే, బోడసింగి ఈశ్వరరావు, జడ్పిటీసి సభ్యులు కెల్ల శ్రీను, కెల్ల త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

జేసీస్ మండల కన్వీనర్‌గా సురేష్

విశాలాంధ్ర - సీతానగరం : మండల జేసి ఎస్ కన్వీనర్‌గా యు.సురేష్‌ను నియమిస్తూ వైఎస్ ఆర్సిపి కేంద్ర కార్యాలయం అదేశాలు జారీ చేశారు. మండల జే సీ స్ కన్వీనర్ గా ఉపద్రష్ట సురేష్ కుమార్ నియామకం పట్ల మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, మండల వైఎస్ఆర్సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, సోషల్ మీడియా సహాయ కన్వీనర్లు తదితరులు అభినందించారు. తనను ఈపదవికి ప్రతిపాదించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు గారికి ధన్యవాదములు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, రెండింతల పనిచేసి 2024 లో వైసీపీ జెండాను పార్వతీపురంలో రెపరెపలాడిస్తానని తెలిపారు. మండలంలోని అందరి సహకారంతో కష్టపడి పనిచేస్తానని చెప్పారు. అందరినీ సమన్వయము చేసుకొని ఎమ్మెల్యే జోగారావు అండదండలతో, రాష్ట్ర కమిటీ అదేశాలు సూచనలు సలహాలను పాటిస్తూ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు.

ఎంఈఓ 1పోస్టుల భర్తీకి కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల

విశాలాంధ్ర - బెలగాం : విద్యాశాఖలో 25 ఏళ్ళుగా పెండింగ్ లో ఉన్న ఎంఈఓ పోస్టుల వివాదాన్ని పరిష్కరించిన సిఎం జగన్ కు ఎపి ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం పక్షాన కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం తెలిపారు. ఇటీవల 679 ఎంఈఓ-2 పోస్టులను జెడ్పీ హెచ్ఎం లతో భర్తీ చేసారని, అదేరీతిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎంఈఓ-1 పోస్టులను ప్రభుత్వ హైస్కూల్ హెచ్ఎం లతో భర్తీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా హర్షణీయ మని సామల పేర్కొన్నారు. ఎంఈవో 1 పోస్టుల భర్తీకి జూన్ 30న 1:2 ప్రకారం ప్రాథమిక సీనియారిటీ జాబితాలను ప్రకటిస్తారని, జూలై 2వ తేదీన జోనల్ స్థాయిలో కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఆర్డర్స్ ఇస్తారని, జూలై 3వ తేదీన ఎంఈఓలుగా జాయినింగ్ అవ్వాలని ఉత్తర్వులలో పేర్కొన్నట్లు సామల తెలిపారు

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పాచిపెంట - విశాలాంధ్ర : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగనన్న వినూత్నంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు పీడిక రాజన్న ఆన్నారు మండల కేంద్రమైన పాచిపెంట సమావేశ మందిరంలో ఎంపీడీవో పార్వతి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పార్టీలకు కులమతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రిగా కొనియాడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందుతున్నాయా లేదా అన్న ఉద్దేశంతో వినూత్నంగా స్పందన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారని అలాగే జగనన్నకు చెబుతాం కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు రాష్ట్ర మంత్రులు మీ ఇంటి ముంగిటకే వచ్చి పథకాలపై ఆరా తీసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రవేశపెట్టింది కూడా ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. ముఖ్యంగా వాలంటీర్లు గృహసారథులు ప్రజాప్రతినిధులు ప్రజల ముంగిటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశమని అన్నారు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమం మరింత అవగాహన పెంచుకొని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించే ముఖ్యమంత్రికి మరింత మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాచిపెంట మండల పరిషత్ అధ్యక్షురాలు బి ప్రమీల పార్టీ మండల శాఖ అధ్యక్షులు జి ముత్యాల నాయుడు ఏఎంసీ చైర్మన్ దండి అనంత కుమారి జిల్లా వైయస్సార్సీపి ప్రధాన కార్యదర్శి డి. బాబ్జి వీరం నాయుడు తట్టికాయలు గౌరీశ్వరరావు వైస్ ఎంపీపీ ధనంజయ్ వైస్ ఎంపీపీ నారాయణమ్మ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాతి క్వారీల అనుమతులతో పంట భూములు సర్వనాశనం

విశాలాంధ్ర - వేపాడ : రాతి క్వారీలు నిర్వహణకు అనుమతులు ఇచ్చి మా గిరిజనుల పచ్చని పంట భూముల సర్వనాశనం చేయడంతో పాటు మా స్లాబ్ ఇల్లులు నేలమట్టమయ్యే దుస్థితి దాపురించిందని పెద దుంగాడ చిన దుంగాడ గిరిజనలు ప్రజావేదికలో డిఆర్ఓ ఎం. గణపతిరావు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని వీలుపర్తి పంచాయితీ శివారు కోలుకుపాలెం సమీపంలో పెద దుంగాడ రెవెన్యూలో సర్వే నంబరు7లో రాతి క్వారీ నిర్వహణకు అర్జీ పెట్టుకున్న మెస్సర్స్ వజ్రకాయ రాతి క్రషర్ యజమాని అర్జీ మేరకు ప్రజా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పెద దుంగాడ గ్రామానికి చెందిన గిరిజనులు కొప్పల సూరిబాబు, కొప్పల సన్నీ బాబు బొత్స ఎరకయ్య, వార్డ్ మెంబర్ కాపు వెంకటేశ్వరరావు, వరపల సన్యాసిరావు తదితరులు ప్రజా వేదికలో మాట్లాడుతూ 2022-23 సంవత్సరంనకు గాను పెద దుంగాడ రెవిన్యూలో సర్వే నెంబరు 7లో 45లలో రాతి క్వారీల నిర్వహణకు సుమారు 8 ప్రజా వేదికలు జిల్లా అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, ప్రజా వేదికకు డిఆర్ఓతో పాటు పొల్యూషన్ అండ్ కంట్రోలింగ్ అధికారులు, అలాగే మైనింగ్ శాఖ అధికారులు ప్రజావేదికలు నిర్వహించినప్పుడు సమస్యలు విన్నవించుకున్న ఏ అధికారి స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోగా రాతి క్వారీలు వద్దంటున్న అధికారులు మరల రాతి క్వారీల నిర్వహణకు ప్రజా వేదికకు రావడం దారుణమని క్రషర్ల రాతి క్వారీల నుండి దుమ్ము ధూళి రావడంతో పాటు అధిక బరువులతో లారీలు రవాణా చేయడం వలన కిలోమీటర్ పైగా రోడ్డు ధ్వంసం అయిందని ఆ రోడ్డు గురించి పదేపదే అడిగిన నేటికీ పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. ఈ ప్రజా వేదికలో డిఆర్ఓ ఎం గణపతిరావు తో పాటు, వాతావరణ కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ చరిత భూగర్భ గనులు శాఖ ఏడి స్థానిక తహసీల్దారు కె ప్రసన్నకుమార్ డిప్యూటీ తాసిల్దారు కె సన్యాసినాయుడు, పలు జిల్లాల నుండి వచ్చిన ఎన్జీవో సంఘం సభ్యులు, వీలుపర్తి చినదుంగాడ పెద దుంగాడ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన

విశాలాంధ్ర - గుర్ల : ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో నవధాన్యాలు సాగు నేల తల్లి గరడ పంచాయతీల ప్రకృతి వ్యవసాయం చేసే రైతులతో ప్రధాని పంట వరికి ముందు భూమిలో 30 రకాలు విత్తనాలు శుద్ధిచేసి పొలంలో జల్లుకోవడం జరిగింది. ఈ పంటల యొక్క ఉపయోగం వ్యవసాయ అధికారి తిరుపతిరావు రైతులతో వివరించడం జరిగింది నవధాన్యాల వేయడం వలన పొలంలో సూక్ష్మజీవులు వృద్ధి చెంది భూమికి కావలసిన పోషకాలు అందిస్తుంది భూమి గుల్ల బారుతుంది ఈ కార్యక్రమంలో టాంకర్ ప్రకృతి వ్యవసాయ కార్యకర్త సూర్య కుమార్ శ్రీనివాస్ ఆశ కృష్ణ పాల్గొన్నారు.

సీజ్ చేసిన వాహనాల వేలం

విశాలాంధ్ర - మక్కువ : మన్యం జిల్లా పార్వతిపురం మక్కువ మండలం లో పోలీస్ స్టేషన్లో వివిధ సారాకేసులో కారణాల వల్ల సీజ్ చేసిన వాహనాలను రేపు అనగా 1-7-23 తేదీ ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం వేయనున్నట్లు ఎస్సై పైడి రాజు తెలిపారు ఈ వేలం పాటలో 28 మోటార్ సైకిళ్ళు , 4 ఆటోలు వేలం వేయనున్నట్లు వివరించారు ఆసక్తి కలిగిన వినియోగదారులు ఆధార్ కార్డు తీసుకొని ఉదయం 10 గంటలకు మక్కువ పోలీస్ స్టేషన్ కి రావాలని ఆయన తెలిపారు.

32 అంశాలకు కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి అధ్యక్షతన పురపాలక సంఘ సాధన సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు పాల్గొని మున్సిపల్ అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సమావేశంలో పార్వతీపురం పురపాలక సంఘం అభివృద్ధిపై ప్రతిపాదించిన 32 తీర్మానాలను సభాముఖంగా జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు, వైస్ చైర్మన్ గున్నేష్, రుక్మిణి, వార్డు కౌన్సిలర్ సభ్యులు, పారిశుద్ధ్యం ఇంజనీరింగ్ రెవెన్యూ పరిపాలన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పంటలకు సర్వరోగ నివారిణిగా దశపర్ని కషాయం

మండల ఏపీసిఎన్ఎఫ్ యాంకర్ పీ.నారాయణమ్మ.

విశాలాంధ్ర - వేపాడ : పంటలకు సర్వరోగ నివారిణిగా దశపర్ని కషాయం అద్భుతంగా పని చేస్తుందని ఏపీసీన్ఫ్ మండల యాంకర్ వి.నారాయణమ్మ తెలిపారు. మండలంలోని బల్లంకి గ్రామంలో దశపర్ని కషాయం తయారిపై శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కషాయం తయారీకి కావలసిన ముడిసరుకుల వివరాలను వెల్లడించారు. పూర్తిగా దీనిని తయారు చేసేందుకు దాదాపుగా 41రోజుల వ్యవది అవసరమై ఉందన్నారు.అన్ని పంటలకు ఉపయోగపడే ఈ కషాయం తయారికి రైతులు ఆసక్తి చూపితే తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్పి లు చిన్నయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిశిఖర గ్రామాల్లో 'మా భవిష్యత్‌కు నువ్వే గ్యారెంటీ'

విశాలాంధ్ర - కురుపాం : కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలం తాడికొండ పంచాయతీ పరిధిలోగల చాపరాయి జంగిడిభద్ర , కప్పకల్లు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన లిభవిష్యత్తుకు గ్యారెంటీలి అనే కార్యక్రమం ను శుక్రవారం క్లస్టర్ ఇంచార్జ్ వెంకట్రావు , యూనిట్ ఇంచార్జ్ లు అడ్డాకుల నరేష్ , చిన్న మండల తెలుగు మహిళ ఆరుద్రమ్మ మరియు జానకి గారు తదితర నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి తోయక జగదీశ్వరి గారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రకటించిన మొదటి విడత మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తదనుగుణంగా ప్రజల్లో పార్టీ బలోపేతం కోసం ఈ కార్యక్రమం ప్రారంభించడమైనదని ప్రస్తుత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వలన పేద,మధ్యతరగతి,చిన్న సన్నకారు రైతులు, వ్యాపార రంగాలు రోడ్డున పడిన ప్రస్తుత పరిస్థితుల నుండి మనకి మనం రక్షించుకునేందుకు గాను తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపాలని ఆమె కోరారు.

కళాశాల విద్యార్థినిలకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ

బక్రీదుని పురస్కరించుకుని అధ్యాపకులు రహీం షేక్ లాల్ వితరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల హైస్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలకు కళాశాల అధ్యాపకులు రహీం షేక్ లాల్ ఉచితంగా నోటు పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి హెచ్ఎం మూర్తి మాట్లాడుతూ ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల హై స్కూల్ ప్లస్ ఫర్ గర్ల్స్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న మరియు ద్వితీయ సంవత్సరం చదువుతున్న బాలికలకు ఐదువేల రూపాయలు విలువ చేసే నోటు పుస్తకాలను బక్రీద్ పండుగ సందర్భంగా విద్యార్థినులకు కళాశాల తెలుగు అధ్యాపకులు రహీం షేక్ లాల్ ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట ఎంఈఓ 2 పాదం గణపతి లక్ష్మి, పిఎంసి చైర్మన్ తగరంపూడి రమణ, కళాశాల అధ్యాపకులు రహీం షేక్ లాల్, శివాజీ, రాజేష్, జయలక్ష్మి, ఎస్వి ఎస్ఎన్.మూర్తి, సురేంద్రనాథ్, ఉపాధ్యాయులు శ్రీరాములు, చలం తదితరులు పాల్గొన్నారు.

నేడు లబ్ధిదారులకు ధృవపత్రాల పంపిణీ

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకం ద్వారా మంజూరైన ధృవపత్రాలను శనివారం ఉదయం లబ్ధిదారులకు అందజేయనున్నట్లు కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు తెలిపారు. జగనన్న సురక్ష పథకం అమలులో భాగంగా 1,2 సచివాలయాలకు సంబంధించి పూల్ బాగ్ లోని రెండవ నెంబర్ సచివాలయంలోనూ, 3, 4 సచివాలయాలకు సంబంధించి 3వ నెంబరు సచివాలయంలో నూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం ఆయా సచివాలయాలకు నగరపాలక సంస్థ అధికారులు మరియు నోడల్ అధికారులు వెళ్లి కార్యక్రమాల నిర్వహణా ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహణ పై సలహాలు, సూచనలను కిందిస్థాయి సిబ్బందికి కమీషనర్ ఇచ్చారు. అర్హత ఉండి ధ్రువీకరణ పత్రాలను పొందలేని వారికి జగనన్న సురక్ష పథకం వరం లాంటిదని కమీషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు అన్నారు. సచివాలయాలు వారీగా ఇంటింటికి వెళ్లిన వాలంటీర్లు లబ్ధిదారులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాల వివరాలను సేకరించారన్నారు. అలాగే వారి యొక్క ఆధారిత పత్రాలను అందించినట్లయితే త్వరితగతిన ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేసే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 11 రకాల ధ్రువపత్రాలను అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. శనివారం ఉదయం జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

జీతాలు లేక బిక్షాటన చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరంలో గత 12 నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు రాకపోవడంతో గ్రీన్ అంబాసిడర్లు బిక్షాటన చేపట్టారు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి మెయిన్ రోడ్ మీదుగా నాలుగు రోడ్ల జంక్షన్ వరకు భిక్షాటన చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు పెంచిన జీతాలు ప్రకారం జీతాలు ఇవ్వాలని కోరారు సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సురేష్ మాట్లాడుతూ సంక్షేమ రాజ్యంలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు 12 నెలలుగా జీతాలు బకాయి ఉంచడం వల్ల వాళ్ళ కుటుంబాలు పస్తులతో జీవిస్తున్నారని ఇది రాష్ట్ర ముఖ్యమంత్రికి కనబడడం లేదని విమర్శించారు కావున వెంటనే ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ స్పందించి పదివేల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పని భద్రత కల్పించాలని రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీ లక్ష్మి మరియు గ్రీన్ అంబాసిడర్ లో నూకరాజు రాము గౌరీ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు

గజపతినగరంలో ఉపాధి హామీ సోషల్ ఆడిట్

విశాలాంధ్ర - గజపతినగరం : గజపతినగరం మండలంలో ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ శుక్రవారం పాత ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో ఉన్నతాధికారులు సమక్షంలో జరిగింది ఈ సమావేశంలో మండలంలో గల ఎం గుమ్మడం మధుపడ కెంగువ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులకు వంద రోజులు జాబ్ కార్డులను గ్రామస్తులు కోరగా ఆ పథకం ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమా పరమేశ్వరి వారికి హామీ ఇచ్చారు జాబ్ కార్డు లేక ఉపాధి లేక పస్తులు ఉంటున్నామని వారు తెలిపారు జాబ్ కార్డు ఇచ్చి ఉపాధి కల్పించాలని కోరారు ఈ సమావేశంలో ఉపాధి హామీ ఎపిడి శారద సిహెచ్ రామారావు గార తవుదు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి సంపద సృష్టించడం చేతకాదు

విశాలాంధ్ర - చీపురుపల్లి : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి సంపద సృష్టించడం చేతకాక జనం మీద పన్నులు భారం మోపి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని చేపడుతున్నారని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. చీపురుపల్లిలోని తన నివాసంలో శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లు గడుస్తున్న ఎక్కడ అభివృద్ధి కానరావడం లేదన్నారు. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నానని జగన్ మోహన్ రెడ్డి హడావిడి చేస్తున్నారని ఆరోపించారు.నిత్యావసర సరుకులు ధరల పెంచి, పన్నుల ద్వారా పేదల నుంచి బలవంతంగా లాక్కున్నదే అధికమన్నారు.పాత పథకాలకు పేర్లు, రంగులు మార్చి ప్రచార ఆర్భాటం చేస్తున్నా రన్నారు. సంక్షేమ పథకాలు కూడా ఏదో నెపం పెట్టి లబ్ధిదారుల సంఖ్యను ఎప్పటికప్పుడు తగ్గిస్తూ పేదలకు తీవ్ర అన్యాయానికి గురి చేస్తున్నారన్నారు.వైకాపా పాలనలో ఏపీలో సామాన్యులు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు.మద్యపానం నిషేధం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి గద్దెను ఎక్కిన ముఖ్యమంత్రి ఇప్పుడు సంక్షేమ పథకాలను అమలు చేయడానికి మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయంపై ఆధారపడడం దారుణమన్నారు. మద్యపాన నిషేధం అమలు ఎక్కడని నాగార్జున ప్రశ్నించారు. మద్యం రేట్లు పెంచేసి ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాల సొమ్మును రెట్టింపు చేసి వారి నుంచి లాగేస్తున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం దళితులకు చేసింది శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు రౌతు కామనాయుడు, పైల బలరాం,తిరుమల రాజు కిరణ్ కుమార్ రాజు, తాడ్డి సన్యాసినాయుడు, చనమల మహేశ్వర రావు,సారేపాక సురేష్ కుమార్,దన్నాన రామ చంద్రుడు,బలగం వెంకట్రావు, వై సత్యం, వెంపడాపు రమణ మూర్తి, శనపతి శ్రీను, మీసాల నవీన్, గవిడి నాగ రాజు, మోపాడ తెజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

జువెనైల్ జస్టిస్ బోర్డులలో సభ్యుల నియామకం

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : బాలల సంక్షేమ కమిటీ, జువెనైల్ జస్టిస్ బోర్డులలో సభ్యుల నియామకానికి ప్రభుత్వం అర్హుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తోందని బాలల సంక్షేమం, సంస్కరణల సేవలు వీధి బాలల సంక్షేమ శాఖ జిల్లా పరివీక్షణాధికారి (జిల్లా ప్రొబేషనరీ ఆఫీసర్) ఎం. శరత్ బాబు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బాలల సంక్షేమం మరియు సంస్కరణల సేవల శాఖ ఆధ్వర్యంలో జువెనైల్ జస్టిస్ (పిల్లల రక్షణ %ఽ% సంరక్షణ) చట్టం 2015 సవరించబడిన చట్టం 2021 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాల్లో చైర్ పర్సన్లు, సభ్యులు మరియు జువెనైల్ జస్టిస్ బోర్డులలో సోషల్ వర్కర్ సభ్యులుగా సేవలు అందించుటకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తూ బాలల సంక్షేమం మరియు సంస్కరణల సేవల శాఖ సంచాలకులు, ఈ నెల 14వ తేదిన నోటిఫికేషన్ విడుదల చేశారని చెప్పారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తులను నిర్దేశిత దరఖాస్తు ఫారంలో ధృవ పత్రాల నకళ్ళతో జూలై 13వ తేదీలోగా విజయవాడలోని సంచాలకులు, బాలల సంక్షేమం మరియు సంస్కరణల సేవల శాఖ, కేరాఫ్ ప్రభుత్వ అబ్జర్వేషన్ హెూం ఫర్ బాయ్స్, డోర్ నంబర్ 3 - 1 - 255/4/ఏ, కబెళా సెంటర్ దగ్గర, విద్యాధర పురం, విజయవాడ -520012, ఆంధ్రప్రదేశ్ కార్యాలయానికి సమర్పించాలని ఆయన చెప్పారు. విద్యార్హతలు, ఎంపిక విధానం, ఇతర వివరాలను %http://wdcw.ap.gov.in% అనే వెబ్ సైట్ లో నోటిఫికేషన్ కాలమ్ నుండి పొందవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తులను స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా మాత్రమే పంపాలని, ఈ మెయిల్స్ ద్వారా పంపిన దరఖాస్తులు లేదా అసంపూర్తి దరఖాస్తులు అంగీకరించడం జరగవని స్పష్టం చేశారు. 35 నుండి 55 సంవత్సరాల మధ్య వయసు కలిగి పిల్లల సేవలో అనుభవంతో పాటు ఇతర అర్హతలు గల అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు జిల్లా పరివీక్షణ అధికారిని (7981722198) సంప్రదించ వచ్చని తెలిపారు.

ఎన్ఎస్ఎఫ్ రిటైర్డ్ ఉద్యోగి రామారావు మృతి

విశాలాంధ్ర - సీతానగరం : మండల కేంద్రంనకు చెందిన సుంకరిపల్లి సుంకరిపల్లి రామారావు (95) గురువారం మృతి చెందారు.ఆయన అప్పయ్యపేట, బొబ్బిలి (నిజామ్స్ షుగర్స్ కర్మాగారాలలో) ఎన్.ఎస్.ఎఫ్ చక్కెర కర్మాగారాలలో విశేషసేవలు అందించి పదవీవిరమణ చేశారు. పదవీ విరమణ చేశాక బొబ్బిలి రాజుల సంస్థానంలో ఎక్కువకాలం పనిచేసారు. ఆయన సౌమ్యులు,నిరాడబరులు, మంచివ్యక్తని పేరు సంపాదించుకున్నారు. 95ఏళ్ల వయస్సులో కూడా ఆరోగ్యంగా ఉండి ఆయనపనులు ఆయనే చేసుకొంటూ, దినచర్యలు నిర్వహించేవారు.ఉదయం పూట పత్రికలను చదివేవారు.ఇటీవల కొన్ని రోజుల నుండి అనారోగ్యం వల్ల మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు.

వైద్యశాఖలో కమిషనర్ ఉత్తర్వులు భేఖాతరు చేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు

మిగిలిన ఉద్యోగులకు ఒక రూల్... వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులకు ఒక రూలా? అంటున్న వైద్యసిబ్బంది

బదిలీలుజరిగి పదిరోజులు గడిచిన రిలీవ్ చేయని జిల్లా అధికారులు

మొన్నటివరకు సీఎం పర్యటననిచెప్పి ఇప్పుడు కమిషనర్ అనుమతి రావాలని తిప్పుతున్న జిల్లా అధికారులు

కలెక్టరు కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్న బదిలీ ఉద్యోగులు

విశాలాంధ్ర - పార్వతీపురం : మన్యం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు, స్టాఫ్ నర్సులు, హెల్త్ అసిస్టెంటులు తదితర ఉద్యోగ సిబ్బంది రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్, ఏపి వైద్య విధాన పరిషత్ కమిషనర్ అదేశాలు మేరకు సాదారణ బదిలీలకు నిర్ణీత సమయంలో దరఖాస్తులు చేసుకోగా కౌన్సిలింగులోవారికి బదిలీలు జరిగాయి. బదిలీల ప్రక్రియకు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన గడువు ముగిసిన పార్వతీపురం మన్యం జిల్లాలోని బదిలీలు జరిగిన చాలామంది వైద్య ఉద్యోగులకు,సిబ్బందికి అటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ఇటు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రిలీవ్ చేయక పోవడంతో వారంతా తీవ్రఆందోళన చెందుతున్నారు. మన్యం జిల్లాలోని పెద్ద ఎత్తున వైద్య ఆరోగ్యశాఖలో బదిలీలు జరగ్గా కొంతమందిని రిలీవ్ చేసి కొంత మందిని రిలీవ్ చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. మొన్నటి వరకు జిల్లాలో సీఎం పర్యటన ఉందని,పర్యటన పూర్తయిన వెంటనే రిలీవ్ చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు హామీ ఇచ్చి, ఇప్పుడు కలెక్టరు ఆమోదం, కమిషనర్ ఆమోదం అంటూ చెప్పడం, తిప్పడం ఎంతవరకు సమంజసమని వారంతా ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలోని 25జిల్లాలో ఎక్కడలేని నియమాలు, నిబంధనలు ఇక్కడేనా అని వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే గ్రీవెన్స్ లో ఒక్కసారి,గురువారం మరోసారి జిల్లా కలెక్టర్ కు తమ ఆవేదన తెలియజేశామని పలువురు బదిలీ ఉద్యోగులు తెలిపారు. జిల్లా ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులుగా పనిచేస్తున్న ఎం. సుశీల, ఎం.సుజాత, సబ్బాన వెంకటలక్ష్మి, పి.కల్యాణి, ఏ.రమణి, సిహెచ్ రాధలకు బదిలీలు జరిగిన ఇంతవరకు వారిని రిలీవ్ చేయకపోవడంతో వారంతా జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిని కలవడంతో పాటు జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిని రిలీవ్ చేయకపోవడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ ఇంతవరకు తాము ఎంతో సేవలు అందించామని, ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి బదిలీలు జరిగిన తమను రిలీవ్ చేయకపోవడం తమకు ఉద్యోగంపై విరక్తి కలుగుతుందని తెలిపారు. మరో వైపు ఏపి వైద్య విధాన పరిషత్ ద్వారా జిల్లానుండి వివిధ మండలాల పి హెచ్ సి లకు బదిలీలు జరిగిన డాక్టర్లు మణిపాల్,హేమలత,సురేష్, ముగ్గురు సిహెచ్ఓలు ఎస్వీ రమణ, జి.భాస్కర రావు, జి.ఈశ్వరమ్మలతో పాటు ఫార్మాసిస్టు, హెల్త్ అసిస్టెంటులు తదితరులు కూడా గతవారం రోజులుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి చుట్టూ, జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న తమకు రిలీవ్ చేయడం లేదని వారు కూడా చెబుతున్నారు. వైద్యఆరోగ్యశాఖలో బదిలీల మాయపై రాష్ట్రస్థాయిలో కమీషనర్ నివాస్ ఒక్కసారి దృష్టి పెట్టాలని వైద్య ఆరోగ్య సిబ్బంది కోరుతున్నారు. కమీషనర్ అదేశాలను భేఖాతరు చేయడం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది. బదిలీలు జరిగిన తరువాత నిలుపుదల చేయడంలో రక రకాల గుసగుసలు వినిపిస్తున్నాయి కూడా. సాధారణ బదిలీల్లో అన్ని అర్హతలు ఉండి కౌన్సిలింగ్ ద్వారా బదిలీలుజరిగిన రిలీవ్ చేయక పోవడం మన్యంజిల్లాలో సర్వత్రా దీనిపై రక రకాలుగా చర్చలు జరగడం గమనార్హం. ఇదిలా ఉండగా సీతానగరం మండలంలోని పెదంకలం చెందిన స్టాఫ్ నర్సుకు విశాఖ ఏఎంసికు బదిలీ జరిగిన ఆమెకు రిలీవ్ చేయక పోవడంతో ఆమెవిసుగుచెంది ఇక్కడే ఉండిపోవడానికి నిర్ణయించుకోవడం గమనార్హం.

జిల్లా కలెక్టర్ కు ఉద్యోగుల అవేదనను నివేదించా: జిల్లా ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు ఆర్ వి యస్ కిషోర్

మన్యంజిల్లా వైద్య ఆరోగ్య శాఖలో న్యాయబద్ధంగా కౌన్సిలింగ్ ద్వారా జరిగిన బదిలీలు జరిగి పదిరోజులు గడిచిన జిల్లా ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులను, జిల్లాలోని కొంతమంది వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులను రిలీవ్ చేయక పోవడం భాధాకరమని జిల్లా ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు ఆర్ వి యస్ కిషోర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుమతి ఇస్తే రిలీవ్ చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు చెప్పడంతో దీనిపై ఇప్పటికే ఒకసారి గ్రీవెన్స్ లో వినతిని ఇచ్చామని,గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. కమిషనర్ తో మాట్లాడి సమస్యపరిష్కారానికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. సమస్యపరిష్కారం కాకపోతే ఆందోళన కార్యక్రమాన్ని చేస్తామని చెప్పారు. మిగిలిన ఉద్యోగులకు లేని రూల్ వైద్యఆరోగ్య శాఖలో పెట్టడం ఎంతవరకు సమంజసమని, మిగిలిన జిల్లాలో లేని రూల్ మన్యంజిల్లాలో పెట్టడం ఏమిటని ఆయనప్రశ్నించారు.